ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

కరీంనగర్

జిల్లా వార్తలు

5

గురువారం 19 సెప్టెంబరు 2024



ఎలక్ట్రిక్ బస్సుల్లో మౌలిక వసతుల పరిశీలన

భగత్‌నగర్, సెప్టెంబరు 18: ఆర్టీసీ కరీంనగర్-2 డిపోలో ఎలక్ట్రికల్ బస్సుల్లో మౌలిక వసతులను కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పీవీ మునిశేఖర్ బుధవారం పరిశీలించారు. అనంతరం డిపో ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ ఎస్ సుచరిత, డిప్యూటీ రీజినల్ మేనేజర్లు కె సత్యనారాయణ, ఎస్ భూపతిరెడ్డి, అకౌంట్స్ ఆఫీసర్ సీహెచ్ వెంకటేశ్వర్లు, పర్సనల్ ఆఫీసర్ ఎం చంద్రయ్య, డిపో మేనేజర్ వి మల్లయ్య పాల్గొన్నారు.



లెక్క తేలింది.. పోరు మిగిలింది

- స్థానిక ఓటర్ల ముసాయిదా జాబితా సిద్ధం
- జిల్లాలోని పంచాయతీల్లో 5,26,617 మంది ఓటర్లు
- 21 వరకు అభ్యంతరాల స్వీకరణ
- నేడు మండల స్థాయిలో రాజకీయ పార్టీలతో సమావేశం
- 28న తుది జాబితా

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్)

గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం ఓటర్ల జాబితా రూపొందించే కార్యక్రమం వేగవంతంగా జరుగుతోంది. రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈ రోజు సెప్టెంబరు 13న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రకటించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 320 పంచాయతీల్లో మూడు వేల వార్డులు ఉన్నాయి. అన్ని పంచాయతీల్లో కలిపి 5,26,617 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 2,57,038 మంది పురుషులు కాగా, 2,69,569 మంది మహిళలు 10 మంది థర్డ్ జండర్ ఓటర్లు ఉన్నారు. ఈ ఓటర్ల జాబితాలను అన్ని పంచాయతీల్లో ప్రజలకు అందుబాటులో ఉంచి అభ్యంతరాలు, ఫిర్యాదులను స్వీకరించనున్నారు. ముసాయిదా జాబితాపై 21 వరకు అభ్యంతరాలను స్వీకరించి పరిశీలిస్తారు. 19న మండల స్థాయిలో స్థానిక ఎంపీడీవోల ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పక్షాల సమావే శాలను ఏర్పాటు చేసి వారి సలహాలు సూచనలను స్వీకరిస్తారు. 28న వార్డుల వారీగా తుది జాబితాను ప్రకటి స్తారు. స్థానిక సం స్థల ఓటర్ల జాబి తాలకు సంబం ధించిన పనులు చురుకుగా సాగు తుండడంతో ఆశావ హులు ఎన్నికల కోసం ఏర్పాట్లు చేసుకుంటు న్నారు.

మండలాల వారీగా వార్డులు, ఓటర్ల వివరాలు..

- ముసాయిదా జాబితా ప్రకారం కరీంనగర్ రూరల్ మండ లంలో 17 గ్రామ పంచాయతీలు 170 వార్డులకు గాను 19,681 మంది పురుషులు, 20,485 మంది స్త్రీలు ఓటర్లుగా ఉన్నారు. థర్డ్ జెండర్ ఓటరు ఒకరితో కలుపుకుని 40,167 మంది ఓటర్లు ఉన్నారు.
- కొత్తపల్లి మండలంలో ఎనిమిది గ్రామ పంచాయతీల్లో 86 వార్డులకు గాను 14,388 మంది పురుషులు, 14,928 మంది మహిళలు మొత్తం 29,316 మంది ఓటర్లు ఉన్నారు.

- మానకొండూర్ మండలంలో 29 గ్రామ పంచాయతీలకు గాను 280 వార్డులు ఉన్నాయి. వీటిలో 27,548 మంది పురుషులు, 28,632 మంది స్త్రీలు, ఒక థర్డ్ జండర్ ఓటరుతో కలుపుకుని 56,181 ఓటర్లు ఉన్నారు.

- చొప్పదండి మండలంలో 16 గ్రామ పంచాయతీలు, 154 వార్డులు ఉన్నాయి. వీటిలో 29,262 ఓటర్లు ఉన్నారు. వీరిలో 14,068 మంది పురుషులు కాగా, 15,193 మంది స్త్రీలు, ఒక థర్డ్ జండర్ ఓటరు ఉన్నారు.
- చిగురుమామిడి మండలంలో 17 పంచాయతీలలో 174 వార్డులు ఉన్నాయి. 16,533 మంది పురుషులు, 17,098 మంది స్త్రీలు, ఒక థర్డ్ జండర్ ఓటరు ఉన్నారు. ఈ మండలంలో 33,632 మంది ఓటర్లు ఉన్నారు.
- గంగాధర మండలంలో 33 పంచాయతీలు, 296 వార్డులు ఉన్నాయి. 21,244 మంది పురుషులు, 22,500 స్త్రీలు, ఇద్దరు థర్డ్ జండర్ ఓటర్లను కలుపుకుని 43,746 ఓటర్లు ఉన్నారు.
- రామడుగు మండలంలో 23 పంచాయతీలు, 222 వార్డులకు ఉన్నాయి. 19,684 పురుషులు, 20,811 స్త్రీలు, ఒక థర్డ్ జండర్, మొత్తం 40,496 ఓటర్లు ఉన్నారు.
- గన్నేరువరంలో 17 పంచాయతీలు, 140 వార్డులు ఉన్నాయి. 8,841 మంది పురుషులు, 9,202 మహిళలు, మొత్తం 18,043 మంది ఓటర్లు ఉన్నారు.
- తిమ్మాపూర్ మండలంలో 23 పంచాయతీలు, 212 వార్డులు ఉన్నాయి. 18,341 మంది పురుషులు, 19,374 మంది స్త్రీలు, మొత్తం 37,715 మంది ఓటర్లు ఉన్నారు.
- హుజూరాబాద్‌లో 19 పంచాయతీలు, 188 వార్డులు ఉన్నాయి. 16,659 మంది పురుషులు, 17,968 మంది స్త్రీలు, 34,627 మంది ఓటర్లు ఉన్నారు.
- జమ్మికుంటలో 20 పంచాయతీలు, 188 వార్డులు ఉన్నాయి. 13,864 మంది పురుషులు, 14,532 మంది స్త్రీలు, మొత్తం 28,396 మంది ఓటర్లు ఉన్నారు.
- ఇల్లందకుంటలో 18 పంచాయతీలు, 166 వార్డులు ఉన్నాయి. 12,794 మంది పురుషులు, 13,393 మంది స్త్రీలు, ఒక థర్డ్ జండర్‌తో కలుపుకుని మొత్తం 26,188 మంది ఓటర్లు ఉన్నారు.
- శంకరపట్నం మండలంలో 25 పంచాయతీలు, 224 వార్డులు ఉన్నాయి. 16,993 మంది పురుషులు, 17,304 మంది స్త్రీలు, మొత్తం 34,297 మంది ఓటర్లు ఉన్నారు.
- వీణవంకలో 26 గ్రామ పంచాయతీలు, 246 వార్డులు ఉన్నాయి. 20,667 మంది పురుషులు, 21,642 మంది స్త్రీలు, ఒక థర్డ్ జండర్‌తో 42,310 మంది ఓటర్లు ఉన్నారు.
- సైదాపూర్ మండ లంలో 29 పంచా యతీలు, 254 వార్డులు ఉన్నాయి. 15,733 మంది పురుషులు, 16,507 మంది స్త్రీలు, ఒక థర్డ్ జండర్ ఓటరుతో కలుపుకుని మొత్తం 32,241 ఓటర్లు ఉన్నారు.



ఓటర్ల జాబితా పారదర్శకంగా రూపొందిస్తున్నాం

పంచాయతీ ఎన్నికల కోసం ఓటర్ల జాబితాను పారదర్శకంగా రూపొందించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బుధవారం ఆమె కలెక్టరేట్‌లో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ముసాయిదా జాబితాను ప్రకటించి, దీనిపై ఈ నెల 21 వరకు అభ్యంతరాలు స్వీకరించనున్నామని, సెప్టెంబరు 28న తుది జాబితా ప్రకటిస్తామని చెప్పారు. కుటుంబ సభ్యులందరి ఓట్లు ఒకే పోలింగ్ కేంద్రంలో వార్డులో ఉండే విధంగా ఓటరు మెర్జింగ్ ప్రక్రియతో పాటు మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఓటర్ల జాబితా రూపొందించడంలో నిర్లక్ష్యం చేయొద్దని, ఫిర్యాదులకు అస్కారం లేకుండా చూడాలని ఆమె సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డీపీవో రవీందర్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సిరాజ్ హుస్సేన్, బిఆర్ఎస్ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్, బీజేపీ ప్రతినిధి తొడుపునూరి కరుణాకర్, టీడీపీ ప్రతినిధి కళ్యాడపు ఆగయ్య, బీఎస్పీ ప్రతినిధి సిరిసిల్ల రాజయ్య, ధర్మ సమాజ్ పార్టీ ప్రతినిధి నరేష్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ పమేలా సత్పతి

సమ్మిరెడ్డి కుటుంబానికి అండగా ఉంటాం

- టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్

హుజూరాబాద్, సెప్టెంబరు 18: జమ్మికుంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి కుటుంబానికి కాంగ్రెస్ అండగా ఉంటుందని టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. బుధవారం హుజూరాబాద్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అంటే క్షేత్ర స్థాయిలో కార్యకర్తలకు అండగా ఉంటుందన్నారు. ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న సమయంలో సమ్మిరెడ్డి తనతో కలిసి పనిచేశారన్నారు. సమ్మిరెడ్డిని గాంధీభవన్‌లో మీడియా ఇన్‌చార్జీగా ప్రకటిస్తాననే సమయంలోనే ఆయన మృతి చెందడం బాధాకరమన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కష్టపడి పనిచేయాలన్నారు. కాంగ్రెస్ కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునేది లేదన్నారు.

రాహుల్‌గాంధీపై విమర్శలు చేస్తున్న వారిపై గురువారం హుజూరాబాద్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రణవ్‌కు మహేష్ కుమార్‌గౌడ్ సూచించారు. సమావేశంలో రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే నాగరాజు, సీడబ్ల్యూసీ సభ్యుడు గిడుగు రుద్రరాజు, మాజీ మంత్రి బస్వరాజు సారయ్య, ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్, పత్తికృష్ణారెడ్డి, కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, అంజనీ కుమార్, దామోదర్‌రావు, జాలి కమలాకర్‌రెడ్డి, సిరాజ్ హుస్సేన్, సొల్లు బాబు, కొల్లూరి కిరణ్, తౌసీఫ్, పుష్పలత, తదితరులు పాల్గొన్నారు.

తుమ్మేటి సమ్మిరెడ్డి నాకు ఆప్తుడు

జమ్మికుంట: తుమ్మేటి సమ్మిరెడ్డి తనకు అత్యంత ఆప్తుడు అని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. ఆయన జమ్మికుంటలోని సమ్మిరెడ్డి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ సమ్మిరెడ్డి ఇక లేరనే విషయం తనను తీవ్రంగా కలిచి వేస్తోందన్నారు. ఆయన స్నేహానికి విలువ ఇచ్చే వ్యక్తి అని కొనియాడారు. ఎమ్మెస్సార్ పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో చాలా యాక్టివ్‌గా ఉండేవారన్నారు. పీసీసీ అధ్యక్షుడిగా అయిన తర్వాత తనకు దగ్గరగా ఉండాల్సిన వ్యక్తి ఇలా దూరం అయ్యాడని భావోద్వేగానికి గురయ్యారు.



సమ్మిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మహేష్‌కుమార్, మంత్రి పొన్నం

సమర యోధుల త్యాగాలను స్మరించుకుందాం

- బీజేపీ అధికారంలోకి వస్తే సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం
- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్



ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్

కరీంనగర్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ప్రతి ఒక్కరూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిబండి సంజయ్‌కుమార్ అన్నారు. నగరంలోని టీఎన్జీవోస్ భవనంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యునికేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలన నుండి విముక్తి చేసేందుకు జరిగిన పోరాటల చరిత్రను స్మరించుకునే అవకాశం ఈ ఎగ్జిబిషన్ ద్వారా కలుగుతుందన్నారు. బైరాన్‌పల్లి సంఘటన, రజాకా ర్ల అకృత్యాలతోపాటు సర్దార్ వల్ల భాయ్ పటేల్ ఆధ్వర్యంలో ఆపరేషన్ పోలో నుంచి హైదరాబాద్ సంస్థానానికి విముక్తి కలిగించిన ప్రధాన సంఘటనలను ఎగ్జిబిషన్‌లో కళ్లకు కట్టినట్లు చూపించారన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో ప్రతి ఏటా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామన్నారు. హైదరాబాద్‌లో పటేల్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏర్పాటు చేసిన అరుదైన చిత్రాలు మూడు రోజులపాటు అందుబాటులో ఉంటాయని, ప్రజలు వీక్షించాలన్నారు. కార్యక్రమంలో కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ అధికారి సూరునేని శ్రీధర్, ఎన్వైకే జిల్లా అధికారి ఎం వెంకటరాంబాబు, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

కరీంనగర్ ఐటీఐలో రాష్ట్రంలో తొలి ఏఆర్, వీఆర్ ల్యాబ్

రాష్ట్రంలో తొలి ఏఆర్, వీఆర్ (అగ్‌మెంటెడ్ రియాలిటీ, వీడియో వర్చువల్ రియాలిటీ) ల్యాబ్‌ను కరీంనగర్ ఐటీఐలో ప్రారంభించామని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ తెలిపారు. నగరంలోని ఐటీఐ కళాశాలలో ల్యాబ్‌ను ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేషనల్ ఇన్‌స్ట్రక్షనల్ మీడియా ఇన్‌స్టిట్యూట్ (నిమి) ఆధ్వర్యంలో పైలట్ ప్రాజెక్టుగా ఈ ల్యాబ్ ఏర్పాటు చేశామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో మొట్టమొదటగా కరీంనగర్ ఐటీఐ కళాశాలలో ఏఆర్, వీఆర్ పద్ధతిలో వివిధ కోర్సులకు సంబంధించిన బోధన ప్రారంభమైందన్నారు. ఐటీఐ విద్యార్థులు తమ కోర్సులను ఏఆర్, వీఆర్ ల్యాబ్ ద్వారా లైవ్‌లో నేర్చుకోవచ్చన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా సేవాపక్వాడా పక్షోత్సవాల్లో భాగంగా ఎంపీ ల్యాడ్స్ ద్వారా ఏఆర్, వీఆర్ ల్యాబ్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఐటీఐ కళాశాలలో ఉన్న సమస్యలన్నింటిని పరిష్కరిస్తామన్నారు. ప్రధాని మోదీ స్కిల్ డెవలప్‌మెంట్స్‌కు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. విద్యార్థులు ల్యాబ్‌ను ఉపయోగించుకోవాలని సూచించారు.

ఎంఎస్ఎంఈలకు ఊతమిచ్చేలా సర్కార్ పాలసీ

కరీంనగర్ అర్బన్, సెప్టెంబరు 18: సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల(ఎంఎస్ఎంఈ)ను ప్రోత్సహించేలా రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన విధానం ఉందని డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఓ ప్రకటనలో తెలిపారు. పారిశ్రామికరంగంలో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి సీఎం రేవంత్‌రెడ్డి మార్గనిర్దేశంలో, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పరిశ్రమల శాఖ ద్వారా నూతన పాలసీని రూపొందించారన్నారు. ఇంతకాలం సమస్యలను ఎదుర్కొంటున్న ఈ పాలసీతో ఆర్థికంగా నిలదొక్కుకుంటాయని తెలిపారు. ఇప్పటివరకు పారిశ్రామిక వాడల్లో ఎంఎస్ఎంఈలకు స్థలాలను కేటాయిస్తే, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ఆయా స్థలాలను ప్రభుత్వం నుంచి కొనెగోలు చేసేవారని, పెట్టుబడి మొత్తంలో ఎక్కువ డబ్బు స్థలం కొనుగోలుకే ఖర్చు చేయాల్సి వచ్చేదని అన్నారు. దీంతో పరిశ్రమ ఏర్పాటుకు మరింత అప్పులు చేయాల్సి రావడం వారికి భారంగా మారేదన్నారు. నూతన పాలసీతో చిన్నతరహా పరిశ్రమలు స్థాపించాలనుకున్న వారు స్థలాన్ని కొనాల్సిన అవసరం ఉండదన్నారు. ఏకంగా 33 ఏళ్ల వరకు లీజుకు తీసుకునే వెసులుబాటును ఈ పాలసీ కల్పిస్తుందన్నారు.

మార్కెట్‌కు కొత్తపత్తి

- గరిష్ఠ ధర క్వింటాల్‌కు రూ. 7,011



జమ్మికుంటలో కొత్త పత్తి కొనుగోళ్లు ప్రారంభిస్తున్న మార్కెట్ కార్యదర్శి

జమ్మికుంట, సెప్టెంబరు 18: జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌కు బుధవారం కొత్త పత్తి విక్రయానికి వచ్చింది. గరిష్టంగా ధర క్వింటాల్‌కు 7,011 రూపాయలు చెల్లించి ప్రైవేట్ ట్రేడర్స్ కొత్త పత్తిని కొన్నారు. పలు గ్రామాలకు చెందిన నలుగురు రైతులు కొత్త విడి పత్తి విక్రయానికి తెచ్చారు. ప్రభుత్వ మద్దతు ధర 7,521 రూపాయలు ఉండగా, వ్యాపారులు కొత్త పత్తికి అత్యధికంగా 7,011, కనిష్టంగా 6,651 రూపాయలు చెల్లించి కొన్నారు. గతంలో కొత్త పత్తి కొనుగోళ్ల ప్రారంభ సమయంలో ఏడు వేల లోపు ధర పలికేది. సీజన్ ప్రారంభంలోనే 7011 రూపాయల ధర పలకడంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కార్యదర్శి మల్లేషం కొత్త పత్తి తీసుకువచ్చి మంచి ధరలు పొందిన రైతులను సన్మానించారు. బుధవారం 13 మంది రైతులు 72 క్వింటాళ్ల పాత విడి పత్తి, ఇద్దరు రైతులు 6.80 క్వింటాళ్ల గోనె సంచుల్లో విక్రయానికి తీసుకువచ్చారు. ట్రేడర్స్ గరిష్ఠ ధర 7,800, కనిష్ఠ ధర 6,821 రూపాయలు చెల్లించారు.

మాదక ద్రవ్యాల నియంత్రణకు చర్యలు



కరీంనగర్, సెప్టెం బరు 18 (ఆంధ్ర జ్యోతి ప్రతినిధి): గంజాయి, మాదక ద్రవ్యాల విని యోగం, నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి అధి కా రులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ చాంబ ర్‌లో వర్చువల్‌గా నార్కో సమన్వయ సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ మిషన్ పరివర్తనలో భాగంగా గంజాయి డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించాల న్నారు. బాలుర హాస్టల్స్‌పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గంజాయి అక్రమ రవాణా చేసినా, విక్రయిం చానా, సేవించినా కఠిన చర్యలు తప్పవన్నారు. పిల్లలు మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా చూడాల్సిన బాధ్యత తల్లదండ్రులపై ఉంద న్నారు. వీటికి అలవాటుపడితే ఆర్థికంగా, ఆరోగ్య పరంగా అనేక ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు. డ్రగ్స్ దుష్ప్రభావాల గురించి యువతకు పరిజ్ఞానం కల్పించేందుకు సోషల్ మీడియాతోపాటు కళాశాలల్లో పాఠశాలల్లో కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో డీఎఫ్‌వో బాలమణి, డీఆర్వో పవన్‌కుమార్ పాల్గొన్నారు.

బీజేపీ నేతల వ్యాఖ్యలపై కాంగ్రెస్ నిరసనలు



తెలంగాణ చౌక్ వద్ద నిరసన తెలుపుతున్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు

గణేశ్‌నగర్, సెప్టెంబరు 18: ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పై ఢిల్లీ బీజేపీ నాయకుడు తన్వీదర్ సింగ్ చేసిన వివాద స్పద వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఆధ్వ ర్యంలో నిరసనలు చేపట్టారు. నగ రంలోని ఇందిరా చౌక్ వద్ద జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో రోడ్డుపై బైఠాయించారు. అనం తరం ప్రధాని నరేంద్రమోదీ దిష్టిబొమ్మ ను దహనం చేశారు. ఈ సంద ర్భంగా కాంగ్రెస్ నగర అధ్యక్షుడు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేంద ర్‌రెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీపై బీజేపీ నేత తన్వీందర్‌సింగ్ తీవ్ర అభ్యంత రకర వ్యాఖ్యలు చేసినా కేంద్ర ప్రభుత్వం స్పందించలేదని విమర్శించారు. బీజేపీ నాయకుల వైఖరిని ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు రాహుల్ గాంధీకి అండగా ఉండి బీజేపీ అప్రజాస్వామిక విధానాలపై నిరంతర పోరాటం చేయాలన్నారు. ప్రధాని మోదీకి, హోం మంత్రి అమిత్ షాకు రాజ్యాంగంపైన నమ్మకం ఉంటే రాహుల్‌గాంధీపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన నాయకులను పార్టీ నుంచి బహిష్కరించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, వైద్యుల అంజన్‌కుమార్, గడ్డం విలాస్‌రెడ్డి, రహమత్ హుస్సేన్, సమద్ నవాబ్, అబ్దుల్ రహమాన్, ఆకారపు భాస్కర్‌రెడ్డి, చర్ల పద్మ, కొరివి అరుణ్‌కుమార్, శ్రావణ్‌నాయక్ , గుండాటి శ్రీనివాస్‌రెడ్డి, లింగంపల్లి బాబు, కుర్ర పోచయ్య, హైమద్ అలీ, కర్ర రాజశేఖర్ పాల్గొన్నారు.

ఇనుపరాడ్లను దొంగిలించిన వారిపై పోలీసులకు ఫిర్యాదు

మానకొండూర్, సెప్టెంబరు 18 : మానకొండూర్ చెరువులో నిమజ్జనం చేసిన వినాయక విగ్రహాల ఇనుపరాడ్లను చోరీ చేసిన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసిటన్లు కార్యదర్శి జున్నూతుల రేవంత్‌రెడ్డి తెలిపారు.

ఇందిరానగర్ వద్ద ఒకే రోజు మూడు ప్రమాదాలు

● వరుస ప్రమాదాలతో జనం ఆందోళన




రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ క్షతగాత్రులు

తిమ్మాపూర్, సెప్టెంబరు18: మండలంలోని ఇందిరానగర్ గ్రామం రాజీవ్ రహదారిపై బుధవారం ఒకే రోజు గంటల వ్యవధిలో మూడు రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇందిరానగర్‌కి చెందిన అలువాల శంకర్ తన ద్విచక్ర వాహనంపై కరీంనగర్‌కు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చే క్రమంలో ఇందిరానగర్ వద్ద రోడ్డు దాటుతుండగా నుస్తులాపూర్ వైపు నుంచి కరీంనగర్ వైపునకు వస్తున్న మరో ద్విచక్రవాహనం ఢీకొని వాహనాలపై ఉన్న ముగ్గురు ఎగిరి పడ్డారు. ఇందులో అలువాల శంకర్‌కు కాలు విరగగా మరో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. అదే స్థలంలో మరో గంట వ్యవధిలోపల మరో రోడ్డు ప్రమాదం జరిగింది. ఇందిరానగర్ గ్రామానికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ ఎలుక బాలయ్య తన ద్విచక్ర వాహనంపై ఇందిరానగర్ వద్ద రాజీవ్ రహదారి దాటుతుండగా హైదారాబాద్ వైపు నుంచి అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చిన కారు ద్విచక్రవాహనాన్ని ఢీకొని తప్పించుకొని వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో ఎలుక బాలయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. మూడవ రోడ్డు ప్రమాదం రాత్రి 9గంటల సమయంలో చోటుచేసుకుంది. బీహార్‌కి చెందిన బోధ్ అనే వ్యక్తి ఇందిరానగర్ వద్ద రోడ్డు దాటుతుండగా ఓ కారు అతివేగంగా ఢీకొనడంతో బోధ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. 10 రోజులుగా ఇందిరానగర్ గ్రామ స్టేజీ రాజీవ్ రహదారిపై 8 రోడ్డు ప్రమాదాలు సంబవించగా 9మంది గాయపడ్డారు.

క్వారీ తవ్వకాలను నిలిపివేయాలి



క్వారీ వద్ద నిరసన తెలుపుతున్న గొర్రెల కాపర్లు

గన్నేరువరం, సెప్టెంబర్ 18: మండలంలోని హన్మాజిపల్లి గ్రామశివారులో ఉన్న బోడగుట్టపై ప్రారంభించిన గ్రానైట్ క్వారీ పనులను వెంటనే నిలిపివేయాలని గొర్లు మేకల పెంపకందారుల జిల్లా కార్యదర్శి కాల్వ సురేష్ యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం గ్రామంలోని గొర్లకాపరులతో కలిసి క్వారీ నిర్వహిస్తున్న బోడగుట్టను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్వారీ నిర్వహణతో జీవాల మేతకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, గ్రామంలో గొర్ల పెంపకం వృత్తి మీద ఆధారపడి ఉన్న 40 కుటుంబాలు గుట్టకు జీవాలను మేపుతూ జీవనం సాగిస్తున్నారని అన్నారు. బ్లాస్టింగ్‌ల శబ్దానికి గుట్టను ఆవాసంగా చేసుకొని నివసిస్తున్న వన్యప్రాణులు గ్రామంలోకి వస్తున్నాయని అన్నారు. బ్లాస్టింగ్‌లతో సమీపంలోని గ్రామాలలో ఇండ్లు బీటలు వారే ప్రమాదం ఉందన్నారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ స్పందించి క్వారీ పనులను నిలిపివేసేందుకు అధికారులను ఆదేశించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీఎంపీఎస్ మండల నాయకులు తమ్మనవేణి శ్రీనివాస్, దాడి మహేందర్, కేశవేణి శ్రావణ్, రాజయ్య, రవి, పురుషోత్తం, పర్శరాములు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

సహకార సంఘంలో అవకతవకలపై విచారణ



విచారణ జరుపుతున్న అధికారులు

వీణవంక, సెప్టెంబర్ 18: మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో అవతవకలు జరిగాయని విశ్రాంత ఉద్యోగి ముదిగంటి రఘునాథరెడ్డి ఫిర్యాదు మేరకు బుధవారం జిల్లా సహాయ రిజిస్ట్రార్ కరణ్‌కుమార్ విచారణ చేపట్టారు. సహకార సంఘంలో 2016 నుంచి 2020 వరకు కొనుగోలు కేంద్రాలలోకి వచ్చిన గోనె సంచుల్లో అవకతవకలు జరుగడంతో సంఘానికి వచ్చే రూ.37 లక్షలు తీసుకున్నారని, సంఘానికి నష్టం వాటిల్లిందని కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. కలెక్టర్ ఆదేశాలతో జిల్లా సహాయ రిజిస్ట్రార్ కరణ్‌కుమార్ సహకార సంఘంలో విచారణ చేపట్టారు. ఫిర్యాదుదారులతో పాటు సంఘం సిబ్బందిని విచారించారు. విచారణ అధికారి మాట్లాడుతూ సంచుల్లో అవకతవకలు జరిగాయనే ఫిర్యాదుతో విచారణ జరుపుతున్నామని విచారణ పూర్తి చేసి జిల్లా అధికారులకు నివేదిక అందిస్తామని తెలిపారు.

3 నుంచి ఓపెన్ టెన్త్, ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

కరీంనగర్ టౌన్, సెప్టెంబరు 18 : తెలంగాణ ఓపెన్ ఎస్సెస్సీ, ఇంటర్మీడియేట్ సప్లిమెంటరీ పరీక్షలు అక్టోబరు 3 నుంచి 9వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి జనార్దన్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. థియరీ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి 5.30 గంటల వరకు ప్రాక్టికల్ పరీక్షలు 16 నుంచి 23వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు సంబంధిత అధ్యయన కేంద్రానికి వెళ్లి హాల్‌టికెట్స్ తీసుకోవాలన్నారు.

గురుకుల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

కరీంనగర్‌టౌన్, సెప్టెంబరు 18: గురుకుల ఉపాధ్యా యుల సమస్యలు పరిష్కరించాలని యూటీఎఫ్ టిగ్రిస్ రాష్ట్ర కార్యదర్శి భూపేందర్‌కౌర్ అన్నారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని గురుకుల యాజమాన్యాల ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో పనిచేస్తున్న ప్రిన్సి పాల్స్, జెఎల్స్ డిగ్రీ లెక్చరర్లకు గెజిటెడ్ హోదా కల్పించాలన్నారు. ప్రభుత్వం స్పందించి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని ఈనెల 28న హైదరాబా ద్‌లో జరిగే మహాధర్నా కార్యక్రమానికి ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు.

కాకతీయ కాలువకు నీటి విడుదల పెంపు



కాకతీయ కాలువ ద్వారా దిగువకు భారీగా ప్రవహిస్తున్న నీరు

తిమ్మాపూర్, సెప్టెంబరు18 : కరీంనగర్ పరిధిలోని దిగువ మానేరు జలాశయం నుంచి కాకతీయ కాలువ ద్వారా దిగువకు నీటి విడుదలను బుధవారం ఇరిగేషన్ అధికారులు పెంచారు. కాకతీయ కాలువ నుంచి దిగువకు 500క్యూసెక్కుల నీరు విడుదల చేసిన అధికారులు సోమవారం 3వేల క్యూసెక్కులకు పెంచారు. తిరిగి బుధవారం ఉదయం 8గంటల సమయంలో మరో వెయ్యి క్యూసెక్కులు పెంచి ప్రస్తుతం 4వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఎల్ఎండి పూర్తి స్థాయి నీటి మట్టం 24.034 టీఎంసీలు కాగా ప్రస్తుతం ఎల్ఎండిలో 23.689 టీఎంసిల నీరు నిల్వ ఉంది.

డీజే నిర్వాహకులపై కేసు నమోదు

మంథని, సెప్టెంబర్ 18: నిబంధనలు ఉల్లంఘించి వినాయక నిమజ్జనంలో డీజేలు ఏర్పాటు చేసిన కాకర్ల పల్లికి చెందిన అర్వింద్, కైరత్‌తోపాటు మరో వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రమేష్ బుధవారం తెలిపారు. మంగళవారం నిమజ్జనం సందర్భంగా వారు నిబంధనలు ఉల్లంఘించినందుకు వారిపై కేసు నమోదు చేశామన్నారు.

శిశుమందిరాలతో సంస్కృతి పరిరక్షణ

● నేనూ శిశుమందిర్ విద్యార్థినే ● కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్

జమ్మికుంట, సెప్టెంబర్ 18 : శిశుమందిరాలు భారతీయ సనాతన సంస్కృతి, సంప్రదాయాలను పెంపొందిస్తూ విద్యను అందిస్తున్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. బుధవారం జమ్మికుంట పట్టణంలోని శ్రీవిద్యారణ్య ఆవాస విద్యాలయంలో రూ. 1.30 కోట్ల వ్యయంతో నిర్మించిన బాలికల వసతిగృహం భవనాన్ని బండి సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనతో పాటు తమ అన్నయ్యలు, అక్కయ్య కూడా శిశుమందిర్‌లోనే చదువుకున్నారని అన్నారు. జమ్మికుంట శిశుమందిర్ పూర్తిస్థాయిలో రెసిడెన్షియల్ పాఠశాలగా మారడం సంతోషంగా ఉందని అన్నారు. శిశు మందిర్‌లకు నిధులెందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కార్పొరేట్ యుగంలో విదేశీ విచ్చలవిడి సంస్కృతి కొనసాగు తున్న ఈ రోజుల్లో శిశుమందిరాలు ఎదుగుతూ నిలబడుతుండటం గొప్ప విషయం అన్నారు. కోరుట్ల, జగిత్యాల, సిరిసిల్ల, ఉమ్మడి జిల్లాతో పాటు ఇతర జిల్లాల నుంచి ఇక్కడకు వచ్చి చదువుకుంటున్నారన్నారు. శిశు మందిరాల్లో చదువుకున్న వారు ఏ రంగంలో ఉన్నా జాతీయవాద భావజాలంతో పని చేస్తున్నారన్నారు. మధ్యాహ్న భోజనం బాధ్యత కూడా ప్రధానోపాధ్యాయులపైనే పెడుతున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు పూర్తిగా నిర్వీర్యమయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. శిశుమందిరాలకు ప్రభుత్వం నుంచి సహకారం లేదన్నారు. చీపురుపుల్లతో కూడా ఏకే-47లు తయారు చేసేంతటి శిక్షణ ఇస్తూ ఉగ్రవాదాన్ని పెంచిపోషి స్తున్న మదర్సాలకు ప్రభుత్వాలు నిధులు ఎందుకు ఇస్తున్నాయన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బండి సంజయ్‌కుమార్

● తుమ్మేటి కుటుంబ సభ్యులకు పరామర్శ

ఇటీవల మృతిచెందిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి కుటుంబ సభ్యులను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ పరామర్శించారు. తుమ్మేటి చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. కార్యక్రమంలో శ్రీసరస్వతి విద్యాపీఠం దక్షిణ మధ్య క్షేత్ర కార్యదర్శి లింగం సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్‌రావు, తహసీల్దార్ రమేష్, తేలే రాజమౌళి, డాక్టర్ చిట్టిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ పచ్చిక శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ వేముల రమపతిరెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, ఆకుల రాజేందర్, శీలం శ్రీనివాస్, ఆకుల రాజయ్య, జీడి మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

పన్నుల వసూళ్లలో రాష్ట్రంలో ఐదవ ర్యాంక్

● జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఎండి ఆయాజ్



పాత మున్సిపల్ కార్యాలయంలో చెత్త సేకరణపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

జమ్మికుంట, సెప్టెంబర్ 18: తెలంగాణ రాష్ట్రంలో ఇంటి పన్నుల వసూళ్లలో జమ్మికుంట మున్సిపాలిటీ ఐదవ ర్యాంక్ సాధించిందని మున్సిపల్ కమిషనర్ ఎండి ఆయాజ్ అన్నారు. బుధవారం పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయంలో మహిళ సంఘం సభ్యులకు తడి, పొడి చెత్తపై కమిషనర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో చెత్త సేకరణలో కూడా మంచి ర్యాంక్ సాధించే దిశగా ముందుకు వెళ్తామన్నారు. మున్సిపల్ పరిధిలో మొత్తం 17వాహనాలు చెత్త సేకరించేందుకు తిరుగుతున్నాయన్నారు. చెత్త బండ్లు ఇంటి ముందుకు వచ్చినప్పుడు తడి, పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రావికంటి రాజు, హెల్త్ అసిస్టెంట్ మహేష్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్, సీఎల్ఆర్పీలు, ఆర్పీలు, సంఘం సభ్యులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

ఇసుక డంపులు సీజ్



గోదావరి నదిలోనికి ట్రాక్టర్లు దిగకుండ కందకాన్ని తోడుతున్న జేసీబీ

బీర్‌పూర్, సెప్టెంబరు 18 : అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపులను మంగళవారం రెవెన్యూ అధికారులు సీజ్‌చేసి మైనింగ్ అధికారులకు అప్పగించారు. తహసీల్దార్ ముంతాజుద్దీన్ ఆధ్వర్యంలో గోదావరి నది పరివాహక ప్రాంతాలను తనిఖీ చేశారు. ఈ క్రమంలో చిన్న కొల్వాయి గ్రామం సమీపంలోని గోదావరి ఒడ్డున అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంపులు ఉండడంతో మైనింగ్ అధికారులకు సమాచారం అందించి ఇసుక డంపులను సీజ్ చేశారు. అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక సుమారు 75 ట్రాక్టర్ ట్రిప్పుల వరకు ఉన్నట్లు అంచనా వేశారు. ఇసుక డంపులను స్వాధీనం చేసుకున్నారు. గోదావరి నదిలోనికి ట్రాక్టర్లు వెళ్లకుండా రొడ్డుకు అడ్డంగా కందకాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బుధవారం మైనింగ్ ఏడీ జైసింగ్ మాట్లాడుతూ అనుమతులు లేకుండా ట్రాక్టర్ యజమానులు గోదావరి నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తే మొదటిసారిగా 25,000 వేల రూపాయలు, రెండోసారి 50,000వేల రూపాయలు జరిమానా విధిస్తామన్నారు. మూడోసారి పట్టుబడితే ట్రాక్టర్‌ను సీజ్ చేస్తామని హెచ్చరించారు. కొంతమంది ట్రాక్టర్ యజమానులు వ్యవసాయ అనుమతులతో ఉన్న ట్రాక్టర్లను అక్రమంగా ఇసుక తరలించడానికి ఉపయోగిస్తున్నారని ఇది సరైనా పద్దతి కాదని తెలిపారు. కార్యక్రమంలో మైనింగ్ అధికారులు, జూనియర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి శిబిరంలో ఎన్‌సీసీ కెడెట్ల ప్రతిభ

కరీంనగర్ స్పోర్ట్స్, సెప్టెంబరు 18: నైన్ తెలంగాణ బెటాలియన్ ఎన్‌సీసీ కెడెట్లు జాతీయ స్థాయిలో న్యూఢిల్లీలో జరిగిన తలసైనిక్ శిక్షణ శిబిరంలో పాల్గొని విశేష ప్రతిభ చాటారు. కరీంనగర్ నుంచి జి.అభిషేక్, కె.హన్సికలు బంగారు పతకాలను సాధించారని కమాండింగ్ అధికారి కల్నల్ డెనియల్ లాట్‌జం తెలిపారు. జాతీయ స్థాయిలో వివిధ రాష్ట్రాల నుంచి పాల్గొన్న ఎన్‌సిసి కెడెట్ల నుంచి నైన్ టి బెటాలియన్ కెడెట్లు విశేష ప్రతిభ చాటి మ్యాప్ రీడింగ్‌లో జి అభిషేక్ (ఎస్ఆర్ఆర్ కళాశాల) ఫైరింగ్ విభాగంలో కె హన్సిక (సెయింట్ జార్జ్ పాఠశాల) కెడెట్లు బంగారు పతకాలను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం వారిని ఎన్‌సిసి బెటాలియన్‌లో ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై సత్యనారాయణ, చంద్రశేఖర్ ఎన్‌సిసి అధికారి కెప్టెన్ రేండ్ల సంజీవ్ సుబేదార్ మేజర్ సూర్యప్రసాద్, బి రజిత, తదతితరులు పాల్గొన్నారు.



ఎన్‌సిసి శిబిరంలో ప్రతిభ చాటిన ఎన్‌సిసి కెడెట్లు

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

కోరుట్ల, సెప్టెంబరు 18 : మెట్‌పల్లి పట్టణంలో నిర్వహించిన అథ్లెటిక్ పోటీల్లో కోరుట్ల పట్టణంలోని టీజీఎంఆర్ఎస్ కోరుట్ల బాలుర పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయినట్లు పాఠశాల ప్రిన్సిపల్ శంకర్ బుధవారం తెలిపారు. పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విష్ణువర్ధన్, ఎండీ అయాన్ 60 మీటర్ల రన్నింగ్, లాంగ్ జంప్, షాట్‌పుట్‌లో మొదటి స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపియినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. క్రీడలలో రాణించిన విద్యార్థులతో పాటు పీఈటీలు సంజయ్, రాజేష్‌ను పాఠశాల సిబ్బంది అభినందించారు.

● గురుకుల విద్యార్థులు..

పట్టణంలోని కల్లూర్ రోడ్డులోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు అథ్లెటిక్స్ పోటీలలో రాణించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ బండి బాబు బుధవారం తెలిపారు. పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న మధు 200 మీటర్లు, రిశ్వంత్ 1000 మీటర్ల పరుగు పందెంలో రాణించి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై విద్యార్థులతో పాటు పీడీ, పీఈటీలు అజయ్, జగన్‌లను ప్రిన్సిపల్ బండి బాబు, వైస్ ప్రిన్సిపల్ సుధాకర్ అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులు

వినాయక నిమజ్జనంలో అపశ్రుతి

ట్రాక్టర్ కిందపడి యువకుడి దుర్మరణం



రాకేశ్‌రెడ్డి(ఫైల్)

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబరు 18: రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం దుమాలలో వినాయక నిమజ్జనోత్సవంలో బుధవారం రాత్రి అపశ్రుతి చోటుచేసుకుంది. ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కిందపడి న్యాలకొండ రాకేష్‌రెడ్డి(18) అనే యువకుడు దుర్మరణం చెందాడు. పోలీసులు, స్థానికుల కథనం మేరకు.. దుమాలకు చెందిన రాకేష్ రెడ్డి ఇంటర్ వరకు పూర్తి చేసి ఇంటి వద్దనే ఉంటున్నాడు. తోటి స్నేహితులతో కలిసి వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. బుధవారం రాత్రి నిమజ్జనానికి ఏర్పాట్లు చేశారు. ట్రాక్టర్‌ను ఆన్ చేసి వాహనంలో డీజిల్ పోసేందుకు మూత తీస్తున్న క్రమంలో గేర్ పడి ఒక్కసారిగా వాహనం ముందుకు వెళ్లింది. దీంతో ట్రాక్టర్ కింద పడిన రాకేష్‌రెడ్డి తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స అందించే లోపు రాకేశ్‌రెడ్డి చనిపోయాడు. యువకుడి తండ్రి రఘుపతి ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశానికి వలస వెళ్లాడు. ఒక్కాగానొక్క కొడుకు మృతి చెందడంతో తల్లి మాధవి, కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

తాళం వేసి ఉన్న ఇంటిలో చోరీ

కరీంనగర్ క్రైం, సెప్టెంబరు 18 : కరీంనగర్ రాంచంద్రాపూర్ కాలనీకి చెందిన మంచె ప్రకాశ్ ఈనెల 14న కుటుంబంతో ఊరికి వెళ్లగా దొంగలు ఇంటి తాళం పగులగొట్టి 3 తులాల బంగారం, ఇతర వెండి వస్తువులు ఎత్తుకుపోయారు. ప్రకాశ్ బుధవారం మధ్యాహ్నం తిరిగి ఇంటికి రాగా తాళం పగులగొట్టి ఉండడంతో లోపలికి వెళ్లి చూడగా బీరువాలోని ఆభరణాలు కనపడలేదు. బాధితుడు కరీంనగర్ ఒక టౌ టాణా పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

క్రైం కార్నర్

మహిళకు ఏడాది జైలు శిక్ష

సిరిసిల్లక్రైం, సెప్టెంబరు 18 : కరీంనగర్‌కు చెందిన కిన్నెర మల్లవ్వ అనే మహిళకు ఏడాది జైలు శిక్ష విధి స్తూ బుధవారం సిరిసిల్ల సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైస్వాల్ తీర్పు వెల్లడించారని సిరిసిల్ల డీఎస్పీ చంద్ర శేఖర్‌రెడ్డి తెలిపారు. ఇల్లంతకుంట మండలంలోని జంగారెడ్డిపల్లెకు చెందిన వొల్లాల మల్లయ్య వద్ద కిన్నెర మల్లవ్వ 2017లో రూ.4.30 లక్షలు అప్పు తీసు కుంది. తిరిగి అతడి కూతురు వివాహానికి ఇస్తానని చెప్పింది. 2018లో మల్లయ్య తన కూతురి వివాహం కోసం మల్లవ్వను డబ్బులు అడిగాడు. ఇవ్వక పోవ డమే కాకుండా బెదిరింపులకు పాల్పడింది. తన కూతురు వివాహం ఆగిపోతుందని మనోవేదనకు గురైన మల్లయ్య 19 ఆగస్టు 2018న పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటనపై ఇల్లంతకుంట పోలీస్‌స్టేషన్‌లో కేసున మోదు చేశారు. ఆత్మ హత్యకు కారణమైన మల్లవ్వను రిమాండ్‌కు తరలించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. సీఎంఎస్ హెడ్‌కానిస్టేబుల్ శంకర్ పదిమంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టగా పీపీ వేముల లక్ష్మిప్రసాద్ వాదించారు. పూర్వపరాలను పరిశీలించిన న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో మల్లవ్వకు ఏడాది జైలు శిక్ష విధించారని డీఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా పీపీ లక్ష్మిప్రసాద్, కోర్టు కానిస్టేబుల్ నవీన్, హెడ్ కానిస్టేబుల్ శంకర్‌ను ఎస్పీ అభినందించారు.

వివాహిత అదృశ్యం

జగిత్యాల క్రైం, సెప్టెంబరు 18 : జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇస్లాంపుర ప్రాంతానికి చెందిన తరున్నుమ్ అనే వివాహిత అదృశ్యం అయినట్లు పట్టణ పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. తరు న్నుమ్ రెండు రోజుల క్రితం ఇంటి బయటకి వెళ్లి తరిగిరాకపోవడంతో భర్త మునావర్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు పోలీసులు వివరించారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

సిరిసిల్ల క్రైం, సెప్టెంబరు 18 : సిరిసిల్ల పట్టణంలోని గాంధీనగర్‌లో మురికి కాలువ వద్ద 50 సంవత్సరాలకు పైబడిన గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం బుధవారం లభ్యమైందని టౌన్ సీఐ కృష్ణ తెలిపారు. మెరున్‌కలర్ షర్టు, బూడిద రంగు ప్యాంటు ధరించి ఉన్నట్లు పేర్కొన్నారు. చనిపోయిన వ్యక్తి వెంట బ్యాగు ఉందని తెలిపారు. వివరాలు తెలిసిన వారు మృతదేహాన్ని మార్చురీలో భద్రపరిచామని పేర్కొన్నారు.

కువైట్‌లో జగిత్యాల వాసి మృతి



సాయికృష్ణ గౌడ్ (ఫైల్)

జగిత్యాల క్రైం, సెప్టెం బరు 18 : జగిత్యాల జిల్లా కేంద్రంలోని కటికవాడకు చెందిన కొత్తకొండ సాయికృష్ణగౌడ్(37) కువైట్‌లో గుండె పోటుతో మృతిచెందాడు. సాయి కృష్ణగౌడ్ ఉపాధి కోసం 10 సంవత్సరాలుగా కువైట్‌లో ఉపాధి పొందుతున్నాడు. రెండు రోజులక్రితం విధులు ముగించుకుని తన రూంకు వచ్చిన సాయికృష్ణ గౌడ్ గుండెపోటుతో మృతిచెందడంతో కుటుంబంలో విషాదచాయలు అలుముకున్నాయి. బుధవారం జగిత్యాలకు సాయి కృష్ణగౌడ్ మృతదేహం చేరుకోగా బంధువులు రోదనలు మిన్నంటాయి. మృతుడికి భార్యతో పాటు కుమారుడు, కుమార్తె ఉన్నారు.

చోరీ కేసులో నిందితుల అరెస్టు

కరీంనగర్ క్రైం, సెప్టెంబరు 18: కరీంనగర్ రూరల్ మండలంలో మద్యం, ఆటో, నగదు చోరీ, వాచ్‌మన్‌పై దాడి కేసులో ముగ్గురు నిందితులను కరీంనగర్ రూరల్ సీఐ ఎ ప్రదీప్‌కుమార్ బుధవారం అరెస్టు చేశారు. మరో నిందితుడు పరారీలో ఉన్నట్లు తెలిపారు. దొంగతనాల కేసుల్లో పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ ఇందిరానగర్‌కు చెందిన కట్ట హన్సర్ అలియాస్ గడాప్(19), నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జమలంకు చెందిన ఇంజపల్లి జగదీశ్వర్(19)లను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా మేజిస్ట్రేట్ ఆదేశాలతో రిమాండ్‌కు జైలుకు తరలించారు. కరీంన గర్ చెందిన మైనర్ బాలుడును కూడా అదుపులోకి తీసుకోగా మరో నిందితుడు దేవదాస్ పరారీలో ఉన్నాడని సీఐ తెలిపారు. సీఐ వివరాల ప్రకారం ఈ నెల 10న అర్ధరాత్రి ఒంటి గంటకు కరీంనగర్‌రూరల్ మండలంలోని ముగ్ధుంపూర్ వినాయక వైన్స్ వద్ద వాచ్‌మన్ బడుగు అంజయ్యపై దాడి చేశారు. షాపు షట్టర్‌ను పగలగొట్టి అందులో నుంచి 39 వేల రూపాయల విలువగల మద్యాన్ని, క్యాష్ కౌంటర్ నుంచి 28 వేల రూపాయల నగదుతో పాటు వాచ్‌మన్ మొబైల్ ఫోన్లను దొంగిలించారు. మరో సంఘటనలో అదే రోజున దుర్శేడ్ గ్రామానికి చెందిన బలుసుల సంపత్ తన ఆటోను రాత్రి 9 గంటల సమయంలో ఇంటి ముందు పార్కింగ్ చేసి మరుసటి రోజు ఉదయాన్నే చూడగా తన ఆటోను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారని బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసు ఠాణాలో కేసు నమోదైంది. ఈ రెండు కేసుల్లో నిందితుల కోసం గాలిస్తున్న పోలీసులు కరీంనగర్‌లోని బొమ్మకల్ బైపాస్ వద్ద మంగళ వారం నిర్వహించిన వాహన తనిఖీల్లో కరీంనగర్ నుంచి అనుమానాస్పదంగా ఇద్దరు వ్యక్తులు ఒక ఆటోలో వస్తూ పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేయగా అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని తనిఖీ చేయగా వారివద్ద 55 గ్రాముల గంజాయి పట్టుబడింది. పోలీసుఠాణాకు తరలించిన అనంతరం అనుమానితులను విచారించగా మరో ఇద్దరితో కలిసి మొత్తం నలుగురు దుర్శేడ్‌లో ఆటో దొంగతనం, ముగ్ధుంపూర్ వైన్‌షాపులో చోరీ, వాచ్‌మెన్‌పై దాడి, సెల్ ఫోన్ ఎత్తుకెళ్లినట్లు వెల్లడించారు. ఇందులో ముగ్గురుపై నిజామాబాద్ పోలీసు ఠాణాలో దొంగతనం కేసు కూడా నమోదైందని సీఐ తెలిపారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

గంభీరావుపేట సెప్టెంబరు 18: రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన బరిగెల కిషన్ (40) బుధవారం మృతి చెందాడు. మండల కేంద్రానికి చెందిన కిషన్ 45రోజుల క్రితం బైక్‌పై మాచారెడ్డి వెళ్లి తిరిగి వస్తున్నాడు. మాచారెడ్డి, నర్మాల క్యాంపు మార్గ మధ్యలో వాహనం అదుపుతప్పి రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. తీవ్రంగా గాయపడిన కిషన్‌ను ముందుగా సిరిసిల్ల అక్కడి నుంచి మెరుగైన వైద్యంకోసం హైదరాబాద్‌కు తరలించారు. అనంతరం హైదరాబాద్ నుంచి నిజామాబాద్‌లో ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా బుధవారం మృతి చెందాడు. మృతుడికి భార్య కుమారుడు ఉన్నారు.

ఆర్టీసీ బస్సులో గుండెపోటుతో ప్రయాణికుడి మృతి

వెల్గటూర్, సెప్టెంబరు 18: ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తూ ఓ వ్యక్తి గుండె పోటుతో బుధవారం మృతి చెందాడు. గొల్లపల్లి మండలం తిరుమలాపూర్ గ్రామానికి చెందిన పబ్బ రవీందర్(51)అనే వ్యక్తి బుధవారం పౌర్ణమి కావడంతో దండేపల్లి మండలం గూడెంగుట్ట సత్యనారాయణ స్వామి దర్శనం చేసుకోవడానికి వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో బస్సు ఎక్కిన వ్యక్తి వెల్గటూర్ సమీపంలో హఠాత్తుగా గుండె పోటుకు గురై కుప్పకూలిపోయాడు. వెంటనే బస్సులో ఉన్న వారు ప్రథమ చికిత్సతో పాటు సీపీఆర్ చేసినా లాభం లేకపోయింది. ప్రయాణికు లు 108కు సమాచారం ఇచ్చారు. అక్కడకు చేరుకున్న 108 సిబ్బంది రవీందర్‌ను పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి మృతదేహాన్ని కుటుంబీకులకు అప్పగించారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పాము కలకలం



పామును పట్టుకున్న ఖాసీం

జగిత్యాల అర్బన్, సెప్టెంబరు 18: జగిత్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో బుధవారం నాగుపాము కలకలం సృష్టించింది. రిజిస్ట్రార్ కార్యాలయం ఆవరణలోకి పాము రావడంతో రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన వారు గందరగోళానికి గురయ్యారు. అయితే కార్యాల య సిబ్బంది మల్యాల మండల కేంద్రానికి చెందిన ఖాసీం అనే పాములు పట్టే వ్యక్తికి సమాచారం ఇవ్వడంతో అతను వచ్చి పామును పట్టుకుని అటవీ ప్రాంతంలో వదిలిపెట్టినట్లు కార్యాలయ సిబ్బంది తెలిపారు.

సిమ్స్ ఎదుట స్వచ్ఛంద సంఘాల ధర్నా

● మహిళా ఉద్యోగులపై లైంగిక వేధింపులకు నిరసన



నిరసన తెలుపుతున్న ఐక్య సంఘాల నాయకులు

కళ్యాణ్‌నగర్, సెప్టెం బరు 18: సింగరేణి ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్‌లో పనిస్థలాల్లో మహిళా ఉద్యోగులపై వేధింపులను నిరసిస్తూ స్వచ్ఛంద సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం మెడికల్ కళాశాల ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఐత శివకుమార్, నాయకుడు మద్దెల దినేష్ మాట్లాడుతూ కళాశాలలో రోజురోజుకు మహిళా ఉద్యోగులపై వేధింపులు పెరుగుతున్నాయని, రెండు నెలలక్రితం ఇదే కళాశాలలో ఓ సూపర్‌వైజర్ పారిశుధ్య విభాగానికి చెందిన ఓ మహిళ ఉద్యోగిపై లైంగిక దాడికి పాల్పడ్డారని, అతనిపై ఇప్పటికీ పోలీస్ చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. రెండు రోజులక్రితం సెక్యూరిటీ సూపర్‌వైజర్ సెక్యూరిటీ విభాగానికి చెందిన ఓ మహిళను వేధించినా ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని, సూపర్‌వైజర్లు, ప్రిన్సిపాల్ కుమ్మక్కు అయ్యారని ఆరోపించారు. రెండు సంఘటనలు జరిగినా ఇప్పటి వరకు చర్యలు శూన్యమని, రెండు నెలల క్రితం ఓ సూపర్‌వైజర్ మహిళ ఉద్యోగాలను నిర్దాక్షిణ్యంగా తొలగించారని, వారిని ఇప్పటికీ కూడా పనిలోకి తీసుకోలేదన్నారు. స్థానికులకు ఏజెన్సీ ఇవ్వకుండా హైదరాబాద్‌లో ఉండే వారికి ఏజెన్సీలు అప్పజెప్పుతూ ఏజెన్సీ నిర్వాహకుడు డబ్బులు వసూలు చేస్తున్నాడని ఆరోపించారు. మెడికల్ కళాశాలలో పోలీస్ చెక్‌పోస్టు ఏర్పాటు చేయాలని, ప్రిన్సిపాల్ కళాశాలలో జరిగే సంఘటనలపై మౌనంగా ఉండడం పలు అనుమానాలకు దారి తీస్తుందన్నారు. ఈ నిరసనలో స్వచ్ఛంద సంఘాల నాయకురాలు గోలివాడ చంద్రకళ, మహిళలు పాల్గొన్నారు.

19 ఫీచర్లతో టీజీఎన్‌పీడీసీఎల్ యాప్ ఏర్పాటు

-ఎస్ఈ గంగాధర్

గణేశ్‌నగర్, సెప్టెంబరు 18: వినియోగదారుల సౌకర్యార్థం 19ఫీచర్లతో టిజిఎన్‌పిడిసిఎల్ యాప్ రూపొందించామని కరీంనగర్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ వడ్లకొండ గంగాధర్ అన్నారు. 24/7 పనిచేసే టోల్ ఫ్రీ నంబర్లు ఉంటాయని, సమస్యల పరిష్కారం కోసం సంప్రదించి సమస్యలను పరిష్కరించే వెసులుబాటు ఉందని అన్నారు. టోల్ ఫ్రీనంబర్లు 18004250028,1912కు ఫోన్ చేసి సమస్యలు తెలపాలన్నారు. వినియోగదారులు మొబైల్ ఫోన్‌లో టీజీఎన్‌పీడీసీఎల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని నాణ్యమైన సేవలు పొందాలన్నారు.

అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన తేజస్ విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న తేజస్ కళాశాల చైర్మన్ సతీష్‌రావు

భగత్‌నగర్, సెప్టెంబరు 18: తెలంగాణ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలకు కొత్తపల్లిలోని తేజస్ జూనియర్, డిఫెన్ అకాడమి విద్యార్థులు ఎంపిక య్యారు. బుధవారం కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపికైన విద్యార్థులను కళాశాల ఛైర్మన్ సిహెచ్ సతీష్‌రావు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీల్లో ఇద్దరు విద్యార్థులు ప్రతిభ చాటి రాష్ట్ర పోటీలకు ఎంపికయ్యారన్నారు. హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో ఈ నెల 19 నుండి 20వ తేదీ వరకు జరుగుతున్న పోటీలకు ఎం ప్రేమ్‌కుమార్ అండర్ -18 విభాగంలో 1000 మీటర్ల పరుగు పందెం, షాట్‌పుట్‌లో ప్రతిభ చాటి రాష్ట్ర పోటీలకు ఎంపికయ్యాడన్నారు. రాంచరణ్ అండర్ -18 విభాగంలో లాంగ్‌జంప్‌లో మొదటి స్థానంలో నిలిచి రాష్ట్ర పోటీలకు ఎంపికయ్యాడన్నారు.

టీయూడబ్ల్యూజే అనుబంధ కమిటీ సభ్యుల నియామకం

సుభాష్‌నగర్, సెప్టెంబరు18: టీయూడబ్ల్యూజే(ఐజేయూ) అనుబంధ కమిటీ సభ్యులను తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ప్రకటించింది. రాష్ట్ర హెల్త్ కమిటీ సభ్యులుగా విజయసింహారావు, ఎస్ మహేంద్రాచారి, సోషల్ అండ్ డిజిటల్ మీడియా క్యాంపెయిన్ కమిటి సభ్యులుగా ఒంటెల కృష్ణ, రాష్ట్ర దాడుల వ్యతిరేక కమిటి సభ్యునిగా ఈద మధుకర్‌రెడ్డి, జర్నలిస్టు హౌసింగ్ కమిటి సభ్యునిగా మారుతిప్రకాశ్‌లను నియమించారు. హైదరాబాద్‌లోని టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలి ప్రతిపాదించగా రాష్ట్ర కార్యవర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది.

విద్యారంగంలో చరిత్రాత్మకమైన మార్పులు

-అల్ఫోర్స్ అధినేత నరేందర్‌రెడ్డి



మాట్లాడుతున్న అల్ఫోర్స్ ఛైర్మన్ నరేందర్‌రెడ్డి

భగత్‌నగర్, సెప్టెంబరు18: విద్యారంగంలో చరిత్రాత్మకమైన మార్పులు వస్తున్నాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం నగరంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాలులో తెలంగాణ ప్రైవేట్ జూనియర్, డిగ్రీ, పిజి, కళాశాలల అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నూతన విద్యావిధానంపై సెమినార్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగంలో వస్తున్న మార్పులకనుగుణంగా మార్గదర్శకాలను రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు.

పట్టభద్రుల ఎన్నికల్లో పోటీ చేస్తున్న తనకు పట్టభద్రులంతా ఐక్యంగా మద్దతు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో టిపిజెఎసి జిల్లా ప్రతినిధులు ప్రభాకర్‌గౌడ్, అధ్యాపకుల సంఘం ప్రతినిధులు మాసం రత్నాకర్‌రెడ్డి, రాజేశ్వర్, టిపిడిఎంఎ ప్రతినిధులు, రవీందర్‌రెడ్డి, సతీష్‌కుమార్, పలువురు కరస్పాండెంట్‌లు, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

టీపీసీసీ అధ్యక్షుడికి ఘనస్వాగతం



టీపీసీసీ అధ్యక్షుడు, మంత్రిని గజమాలతో సన్మానిస్తున్న నాయకులు

హుజూరాబాద్, సెప్టెంబరు 18: టీపీసీసీ అధ్యక్షుడిగా ఎన్నికై మొదటి సారి హుజూరాబాద్‌కు వస్తున్న మహేష్‌కుమార్‌గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్‌లకు పరకాల క్రాస్ రోడ్ వద్ద కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్ కార్యకర్తలతో కలిసి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మహేష్‌కుమార్ గౌడ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వరకు భారీగా మోటర్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్, వొడితెల రాజేశ్వర్‌రావు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వొడితెల ప్రణవ్, కార్యకర్తలు మహేష్‌కుమార్‌ను గజమాలతో ఘనంగా సత్కరించారు.

సౌకర్యాలు లేక హాస్టల్ తరలింపు

గన్నేరువరం, సెప్టెంబరు 18: మండలంలోని గుండ్లపల్లి స్టేజీ వద్ద అద్దె భవనంలో నిర్వహిస్తున్న మహాత్మా జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినిలకు సరైన సౌకర్యాలు లేనందున ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చొరవతో మానకొండూరుకు తరలిస్తున్నామని ప్రిన్సిపాల్ నవీన అన్నారు. బుధవారం ఆమె విద్యార్థినిల తల్లిదండ్రులతో కలిసి హాస్టల్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విద్యార్థినిల ఇబ్బందులు పరిశీలించిన ఎమ్మెల్యే వెంటనే హాస్టల్‌ను మానకొండూరులోని అన్ని సౌకర్యాలు ఉన్న ఓ అద్దె భవనానికి మార్చడానికి అనుమతులను మంజూరు చేయించారని తెలిపారు.

అధికారులు లేక ఖాళీగా తహసీల్దార్ కార్యాలయం

శంకరపట్నం, సెప్టెంబరు 18: శంకరపట్నం మండల తహసీల్దార్ కార్యాలయం బుధవారం మధ్యాహ్న సమయంలో అధికారులు లేక బోసిపోయింది. అవసరాల నిమిత్తం తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన ప్రజలు వెనుతిరిగారు. మధ్యాహ్న సమయంలో తహసీల్దార్ కార్యాలయం వెళ్లి చూడగా కార్యాలయ అధికారులు, సిబ్బంది ఎవరూ లేరు. ధరణి ఆపరేటర్ మాత్రమే కార్యాలయంలో ఉన్నారు. ఆఫీస్ సబార్డినేటర్‌ను అడగగా కలెక్టరేట్‌కు వెళ్లినట్లు తెలిపారు. కింది స్థాయి అధికారులు తహసీల్దార్ తీరుపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. మంగళవారం తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్‌ల మధ్య కొంత వాగ్వాదం జరిగిందని సమాచారం.

రెవెన్యూ సిబ్బంది ఫిర్యాదుపై స్పందించిన కలెక్టర్

సుభాష్‌నగర్, సెప్టెంబరు 18: శంకరపట్నం మండల తహసీల్దార్ వైఖరిని నిరసిస్తూ రెవెన్యూ కార్యాలయ సిబ్బంది కలెక్టర్‌కు చేసిన ఫిర్యాదుపై కలెక్టర్ పమేలా సత్పతి స్పందించారు. బుధవారం సిబ్బందితో పాటు తహసీల్దార్‌ను కలెక్టర్ తన చాంబర్‌కు పిలిపించి పరస్పర ఫిర్యాదుల ఆధారంగా వారి స్టేట్‌మెంట్ తీసుకున్నారు. ఇటీవల బదిలీపై వచ్చిన తహసీల్దార్ భాస్కర్ తమను అసభ్యపదజాలంతో దూషిస్తూ వేధింపులకు గురి చేస్తున్నాడని ఆరోపిస్తూ నాయబ్ తహసీల్దార్‌తోపాటు పది మంది సిబ్బంది మంగళవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన కలెక్టర్ ఇరువర్గాల స్టేట్‌మెంట్ తీసుకొని, అనంతరం ఇరువర్గాలను మందలించినట్లు తెలిసింది. విధులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో తాను ప్రశ్నిస్తే తనపై కిందిస్థాయి అధికారి కక్షపూరితంగా సిబ్బందితో ఫిర్యాదు చేయించినట్లు తహసీల్దార్ పేర్కొనడం గమనార్హం.

మేదరి కులస్థులను ఆదుకోవాలి



ర్యాలీ నిర్వహిస్తున్న మేదరి కులస్థులు

సుభాష్‌నగర్, సెప్టెంబరు 18: మేదరి కులస్థులను ప్రభుత్వం ఆదుకోవాలని మేదరి సంఘం జిల్లా అధ్యక్షుడు మధిర రవీందర్ కోరారు. జిల్లా మేదరి సంఘం ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ వెదురు బొంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. బుధవారం స్థానిక గీతాభవన్ చౌరస్తా నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో మేదరి కులస్థుల జనాబా సుమారు 1.50లక్షల ఉందని తెలిపారు. అందులో 80శాతం మంది వెదురు బొంగులు లభ్యమయ్యే ప్రాంతాల్లో నివసిస్తున్నారని తెలిపారు. వెదురు వస్తువులను గ్రామాలు, నగరాలు, పట్టణ ప్రాంతాల్లో వీధి వీధి తిరుగుతూ అమ్ముకొని జీవిస్తున్నారని అన్నారు. కుల వృత్తి ద్వారా సంపాదన సరిపోక కుటుంబ పోషణ, పిల్లలను చదివించు కోలేకపోతున్నారని వాపోయారు. వెదురు వస్తువులకు ప్రత్యామ్నయంగా ప్లాస్టిక్ వస్తువులు రావడంతో తమ జీవితం మరింత దుర్భరంగా మారిందన్నారు. మేదరి ఫైనాన్స్ కార్పొరేషన్‌కు పాలక వర్గాన్ని నియమించాలని, టైగర్ ప్రాజెక్టుల మూలంగా మూసివేసిన ప్రభుత్వ వెదురు డిపోలను తిరిగి ప్రారంభించాలని, వెదురు వస్తువులు తయారు చేయుటకు నైపుణ్య శిక్షణ ఇప్పించాలని, బీసీ కురుకుల పాఠశాలలో మేదరి బాల బాలికలకు ఎలాంటి నిబంధనలు లేకుండా నేరుగా ప్రవేశాలు కల్పించాలని, 50 సంవత్సరాలు నిండినవారికి వృద్దాప్య పింఛను ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మధిర రవీందర్, నగర అధ్యక్షుడు ఏకుల రమేశ్, పోతు లక్ష్మయ్య గంగాధర్, సూరినేని బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ యోగా చేయాలి

కరీంనగర్ స్పోర్ట్స్, సెప్టెంబరు 18: భారతీయ సంస్కృతికి ప్రతీక యోగా అని ప్రతి ఒక్కరు యోగాలో భాగస్వాములు కావాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి యోగాసన పోటీల్లో కరీంనగర్ ఉమ్మడి జిల్లా జట్టు ఓవరాల్ చాంపియన్‌షిప్ సాధించింది. ఈ జట్టు క్రీడాకారులు మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా మంత్రి క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్షకార్యదర్శులు సర్దార్ రవీందర్‌సింగ్, నాగిరెడ్డి సిద్దారెడ్డి, ఉపాధ్యక్షుడు కన్న కృష్ణ పాల్గొన్నారు.

క్రీడాకారులను అభినందించిన ఎమ్మెల్యే

రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో ఉమ్మడి జిల్లా జట్టు ఓవరాల్ చాంపియన్‌షిప్ సాధించగా క్రీడాకారులను కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ బుధవారం అభినందించారు. జిల్లాలో యోగా క్రీడ బలోపేతానికి కృషి చేస్తున్న జిల్లాసంఘం బాధ్యులు రవీందర్‌సింగ్, సిద్దారెడ్డిలను ఆయన అభినందించారు.

జిల్లా వాసికి ఇండియన్ ఐకాన్ అవార్డు

సుభాష్‌నగర్, సెప్టెంబరు 18: జిల్లా కేంద్రానికి చెందిన ఈద కుమారస్వామి ఇండియన్ ఐకాన్ అవార్డు-2024ను అందుకున్నారు. గ్లోబల్ ఎక్సలెన్స్ ఫోరమ్(గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఎన్‌జీవో ఆర్గనైజేషన్) వారు వివిధ రంగాలలో అందించిన సేవలకు గాను పలువురిని ఎంపిక చేశారు. ఈద కుమారస్వామి చేపట్టిన సామాజిక సేవా కార్యక్రమాలకు ఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డును అందుకున్నారు.

బీమా చెక్కు అందజేత

కరీంనగర్ క్రైం, సెప్టెంబరు 18: కరీంనగర్‌లోని గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకులో బుధవారం ప్రమాదవశాత్తు మరణించిన గాయత్రి బ్యాంకు ఖాతాదారుడు ధారం సంపత్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే గంగులకమలాకర్ చేతుల లక్ష రూపాయల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో గాయత్రి బ్యాంక్ బ్రాంచి మేనేజర్ జి అశోక్, జూనియర్ ఆఫీసర్ వి విష్ణుప్రసాద్ పాల్గొన్నారు.

అవినీతి అధికారులపై చర్యలు చేపట్టాలి

కరీంనగర్ టౌన్, సెప్టెంబరు 18:నగర పాలక సంస్థలో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న అధికారులపై చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్‌కు 41వ డివిజన్ కార్పొరేటర్ బండారి వేణువినతిపత్రం అందించారు.ఈసందర్భంగా మాట్లాడుతూ నగరంలో స్మార్ట్‌సిటీ పనుల్లో కిసాన్‌నగర్‌లో ఇంటిగ్రేటెడ్ మార్కెట్, గీతాభవన్ జంక్షన్, వన్‌టౌన్ జంక్షన్, హౌజింగ్‌బోర్డు కాలనీ జంక్షన్ పెద్దపల్లి బైపాస్ తీగెలవంతెన, సదాశివ్‌పల్లి జంక్షన్‌ల అభివృద్ధి పనుల్లో అవినీతి జరిగిందన్నారు.

కుంకుమ పూజ

సుభాష్‌నగర్, సెప్టెంబరు 18: నగరంలోని అశోక్‌నగర్‌లోగల వాసవి ఆలయంలో వాగ్దేవి క్లబ్ కుంకుమ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు ఉమాదేవి మాట్లాడుతూ ప్రతినెల పౌర్ణమి రోజు కుంకుమ పూజ పేరుతో కుంకమ పూజ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

బీజేపీ బూత్ కమిటీలకు నగదు ప్రోత్సాహకాలు



ప్రోత్సాహకాలు అందిస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్

భగత్‌నగర్, సెప్టెంబరు18: దేశ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని బీజేపీ కార్యకర్తలకు బూత్ కమిటీలకు నగదు ప్రోత్సాహకాలు అందిస్తున్నామని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని బీజేపీ పక్షం రోజుల పాటు సేవా పఖ్వాడా కార్యక్రమాల్లో బుధవారం భాగంగా నగరంలో ఈఎన్ గార్డెన్‌లో పోలింగ్ బూత్ కమిటీ సభ్యులను ఘనంగా సత్కరించి నగదు బహుమతి అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ కార్యకర్తల కష్టం ఫలితంగానే తన పార్లమెంట్ పరిధిలో 222 పోలింగ్ కేంద్రాల్లో అత్యధిక ఓట్లు పోలయ్యాయన్నారు. అత్యధికంగా ఓటింగ్ నమోదు చేయించిన పోలింగ్ బూత్ కమిటీలను నగదు ప్రోత్సాహంతో ఘనంగా సత్కరించారు. పార్టీ గుర్తులతో సంబంధం లేకుండా ఏ పోలింగ్ బూత్‌లోనైతే 80 శాతం అంతకు మించి ఓట్లు పోలయిన పోలింగ్ బూత్ కమిటీ బాధ్యులకు ఒక్కొక్కరికి రూ.10వేల నగదు ప్రోత్సాహం అందిస్తామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ అత్యధిక పోలింగ్ నమోదు చేయించాలని పిలుపునిచ్చారు.

రాహుల్‌గాంధీపై అనుచిత వ్యాఖ్యలు సహించం: ఎమ్మెల్యే కవ్వంపల్లి

కరీంనగర్ అర్బన్, సెప్టెంబరు 18 : రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఇక నుంచి తాము సహించబోమని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఒక ప్రకటనలో హెచ్చరించారు. రాహుల్‌గాంధీపై బీజేపీ మాజీ శాసనసభ్యుడు తన్వీదర్ సింగ్ చేసిన వ్యాఖ్యలు ఆక్షేపణీయమని ఆయన పేర్కొన్నారు.

21న వివేకానంద కళాశాలలో క్యాంపస్ డ్రైవ్

గణేశ్‌నగర్, సెప్టెంబరు 18: వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాలలో శనివారం ఉదయం 9:30గంటలకు క్యాంపస్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ సి.హెచ్. శ్రీనివాస్ తెలిపారు. వివరాలకు 8106764653 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

ఉపాధ్యాయులను బోధనేతర విధుల నుంచి తప్పించాలి



నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న గురుకుల ఉపాధ్యాయులు

కరీంనగర్ రూరల్, సెప్టెంబరు 18: ఉపాధ్యాయులను బోధనేతర విధుల నుంచి తప్పించాలని టీఎస్‌యూటీఎఫ్ మైనారిటీ గురుకుల విభాగ జిల్లా ఉపాధ్యక్షుడు రేవోజు స్వామి అన్నారు. గురువారం కరీంనగర్ మండలం మొగ్దుంపూర్ గ్రామంలోని మైనారిటీ గురుకుల పాఠశాలలో అధ్యాపక, ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈసంద ర్భంగా స్వామి మాట్లాడుతూ గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు పెరిగిన ధరలకు అనుగుణంగా డైట్ చార్జీలు పెంచాలన్నారు. అశాస్త్రీయంగా ఉన్న టైం టేబుల్ విద్యార్థులపై, ఉపాధ్యాయులపై ఒత్తిడి పెంచు తోందని తెలిపారు. మహిళా ఉపాధ్యాయులతో రోజూ రాత్రి 9గంటల వరకు పనిచేయించడం హేయమైన విధానం అని, ఈ టైం టేబుల్ వెంటనే మార్చాలని కోరారు.హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా టీఎస్‌యూటీఎఫ్ కార్యదర్శి శ్రీకాంత్, లెక్చరర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దళితబంధు రెండో విడత నిధులు విడుదల చేయాలి



నిరసన వ్యక్తం చేస్తున్న దళితబంధు సాధన సమితి సభ్యులు

హుజూరాబాద్, సెప్టెంబరు 18: హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద దళితబంధు సాధన సమితి ఆధ్వర్యంలో బుధవారం రెండో విడత దళితబంధు నిధులు విడుదల చేయాలని నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా దళితబంధు లబ్ధిదారులు ప్రదర్శన చేసే క్రమంలో పోలీసులు దళితబంధు సాధన సమితి సభ్యులను అరెస్టు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ హుజూరాబాద్ నియోజకవర్గంలో చాలా మందికి రెండో విడత దళితబంధు డబ్బులు రాలేదన్నారు. దీనిపై పది నెలలుగా పోరాటం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. దళితులపై కాంగ్రెస్ ప్రభుత్వం కపట ప్రేమ ప్రదర్శిస్తుందన్నారు. ప్రభుత్వం రెండో విడత నిధులను విడుదల చేయకుంటే ముఖ్యమంత్రి కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు. కార్యక్రమంలో సభ్యులు సురేష్, రాజేష్, నరేష్, ఆకాష్, బిక్షపతి, నాగరాజు, రమేష్, విజయ్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

● ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర, సెప్టెంబరు 18: నియోజకవర్గ ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. బుధవారం గంగాధర సబ్ రిజిస్ట్రార్ మరమ్మతు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చివరి శ్వాస వరకు చొప్పదండి నియోజకవర్గ ప్రజలతోనే ప్రయాణమని అన్నారు. వివిధ ప్రాంతాల నుంచి గంగాధర సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి క్రయవిక్రయాలకు వచ్చే వారు ఎండ, వానలకు ఇబ్బందులు పడుతున్నారని తన దృష్టికి తీసుకురాగా వెంటనే నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. గంగాధర సబ్ రిజిస్ట్రార్ నూతన కార్యాలయ భవన నిర్మాణం త్వరలోనే చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుజ్జుల బాపురెడ్డి, యాదగిరి, ఆకుల ఆంజనేయులు, జాగిరపు శ్రీనివాస్‌రెడ్డి, కోల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు నెరవేర్చాలి : సీపీఎం

శంకరపట్నం, సెప్టెంబరు 18: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయన్నారు. మహాలక్ష్మి పథకంలో ప్రతి మహిళకు నెలకు రూ.2500 పంపిణీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు.

బీజేపీ నాయకుల దిష్టిబొమ్మల దహనం



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

తిమ్మాపూర్, సెప్టెంబరు18: ఏఐసీసీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీపై బీజేపీ ఎంపీ తన్వీందర్ సింగ్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని అలుగునూర్ కూడలి వద్ద తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొరపల్లి రమణా రెడ్డి ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీ ఎంపీ తన్వీందర్ సింగ్ దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు ఎలుకపల్లి సంపత్, గోపు మల్లారెడ్డి, బండారి రమేష్, కొత్త తిరుపతి రెడ్డి, మామిడి అనిల్, పోలు రాము పాల్గొన్నారు.

●గన్నేరువరం: ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీపై బీజేపీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే తన్వీందర్ సింగ్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలకు నిరసనగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు చింతల శ్రీధర్, నాయకులు మాతంగి అనిల్, నల్ల చంద్రారెడ్డి, న్యాత జీవన్, బద్దం సంపత్‌రెడ్డి పాల్గొన్నారు.

● శంకరపట్నం: మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు గోపగోని బసవయ్యగౌడ్ ఆధ్వర్యంలో మోదీ, అమిత్=షా దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

ఇల్లందకుంట, సెప్టెంబరు 18: సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని మెడికలాఫీసర్ డాక్టర్ విజయగిరి తులసీదాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ సిబ్బందికి వైద్య పరీక్షలతో పాటు రక్త పరీక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ తులసిదాస్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు పనిచేసేటప్పుడు గ్లౌజులు, షూస్ వేసుకోవాలన్నారు. జాగ్రత్తలు పాటిస్తే వ్యాధులు ప్రబలకుండా ఉంటుందని సూచించారు. డాక్టర్ కల్యాణి, ఎంపీడీవో పుల్లయ్య, ఎంపీవో రాజేశ్వర్‌రావు, కార్యదర్శి శ్రీనివాస్ తదితరులున్నారు.

యువత సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా

● రెడ్డి సంఘాల ఐక్యవేదిక యూత్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కర్ర అనిల్‌కుమార్‌రెడ్డి

రామడుగు, సెప్టెంబరు 18: తెలంగాణ రెడ్డి సంఘాల ఐక్యవేదిక యువజన విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులైన రామడుగు మండలం గోపాల్‌రావుపేట గ్రామానికి చెందిన కర్ర అనిల్‌కుమార్‌రెడ్డిని వివిధ రెడ్డి సంఘాల ప్రతినిధులు బుధవారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్డి సామాజికవర్గం ఐక్యత, అభివృద్ధి కోసం పనిచేసానని పేర్కొన్నారు. యువత సమస్యల పరిష్కారం కోసం తనవంతుగా కృషిచేస్తానని చెప్పారు. తనకు ఈ అవకాశం కల్పించిన తెలంగాణ రెడ్డి సంఘాల ఐక్యవేదిక యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఎలిమినేటి సుమన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి

సైదాపూర్, సెప్టెంబరు 18: పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా జన్మించాలంటే గర్భిణిలు పోషకాహారం తీసుకోవాలని సైదాపూర్ పీహెచ్ సీ మెడికల్ అఫీసర్ కృష్ణకుమార్ అన్నారు. బుధవారం సైదాపూర్ మండలంలోని వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ అభియాన్‌లో భాగంగా గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మెడికల్ ఆఫీసర్ గర్భిణీలకు, బాలింతలకు పోషకాహార పదార్థాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు అమరావతి రజిత, రమ, ఏఎన్‌ఎమ్‌లు పాల్గొన్నారు.

ఈవీఎం గోడౌన్ల తనిఖీ

కరీంనగర్, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి, ప్రతినిధి): ఈవీఎం గోడౌన్లను జిల్లా అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మికిరణ్‌లు బుధవారం తనిఖీ చేశారు. ప్రతి నెల చేసే తనిఖీల్లో భాగంగా గోడౌన్‌లను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ మహేశ్వర్, కాంగ్రెస్ ప్రతినిధి మడుపు మోహన్, బీఆర్‌స్ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్, బీజేపీ తొడుపునూరి కరుణాకర్, టీడీపీ నుంచి కళ్యాడపు ఆగయ్య, బీఎస్‌పీ నుంచి సిరిసిల్ల రాజయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్పొరేటర్ బీజేపీలో చేరిక

భగత్‌నగర్, సెప్టెంబరు 18: నగరంలోని 39వ డివిజన్ కార్పొరేటర్ కొండపల్లి సరితసతీష్ బుధవారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరారు. కొండపల్లి సరితసతీష్‌కు బండి సంజయ్‌కుమార్ పార్టీ కండువా కప్పి బీజేపీలోకి సాదరంగా ఆహ్వానించారు.

తన్వీందర్‌సింగ్‌ను అరెస్టు చేయాలి

కరీంనగర్ అర్బన్, సెప్టెంబరు18: ఏఐసీసీ అగ్రనేత, పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన ఢిల్లీ బీజేపీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే తన్వీందర్‌సింగ్‌ను ఆ పార్టీ నుంచి వెంటనే సస్పెండ్ చేయాలని కాంగ్రెస్‌పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాహుల్‌గాంధీపై వివాదస్పద వ్యాఖ్యలు చేయడం తీవ్ర అభ్యంతరకరమని పేర్కొ న్నారు.

బీఆర్ఎస్ నగర అధ్యక్షుడిపై అట్రాసిటీ కేసు

కరీంనగర్ క్రైం, సెప్టెంబరు18: తనను కులంపేరుతో దూషించాడని చింతకుంటకు చెందిన గుగులోతు శ్రీకాంత్ ఫిర్యాదుతో బీఆర్ఎస్ నగరశాఖ అధ్యక్షుడు చల్ల హరిశంకర్‌తో పాటు మరికొందరిపై కరీంనగర్ రెండో టౌన్ పోలీసులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. గణేష్ నిమజ్జనం రోజు అర్ధరాత్రి చింతకుంటకు చెందిన గుగులోతు శ్రీకాంత్ నాయక్‌తో పాటు పలువురుతో కూడి ఉన్న గణేష్ విగ్రహంతో కూడిన వాహనం రాంగనర్‌కు చేరుకుంది. వినాయకుడిని తరలించే వాహనం విషయంలో జరిగిన గొడవలో తనను బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్‌తో పాటు అతని అనుచరులు కులం పేరుతో దూషించడంతో పాటు కర్రలతో దాడి చేసి బెదిరించారని శ్రీకాంత్ నాయక్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పారిశుధ్యంపై దృష్టి సారించాలి

కరీంనగర్ రూరల్, సెప్టెంబరు 18: ప్రతి గ్రామంలో పారిశుధ్యంపై సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఎంపీడీవో సంజీవరావు గ్రామ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. గురువారం కరీంనగర్ మండల పరిషత్ సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, ఈజీఎస్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో యంపీఓ జగన్మోహన్ రెడ్డి, ఎపీఓ శోభరాణి పాల్గొన్నారు.

ఎస్‌జీఎఫ్ క్రీడల్లో సిద్దార్థ విద్యార్థుల ప్రతిభ

కరీంనగర్ స్పోర్ట్స్, సెప్టెంబరు 18: కరీంనగర్ అర్బన్ జోన్ ఆధ్వర్యంలో ఈనెల 9 నుంచి 17వరకు అంబేడ్కర్ స్టేడియంలో నిర్వహించిన కరీంనగర్ అర్బన్ మండలస్థాయి క్రీడా పోటీల్లో జిల్లా కేంద్రంలోని సిద్దార్థ విద్యాసంస్థల విద్యార్థులు విశేష ప్రతిభచాటి పలు పతకాలను సాధించారు. బుధవారం పాఠశాల ఛైర్మెన్ దాసరి శ్రీపాల్‌రెడ్డి, పతకాలు సాధించిన క్రీడాకారులను అభినందించారు.

ఎస్సైకి సన్మానం

సైదాపూర్, సెప్టెంబరు 18: ఇటీవల సైదాపూర్ ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన సీహెచ్ తిరుపతిని వెన్కేపల్లి విశాల సహకార పరపతి సంఘం అధ్యక్షుడు కొత్త తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్‌కాయిత రాములు ఘనంగా సన్మానించారు.

గ్రామ పంచాయతీ ఏర్పాటు చేయాలి

రామడుగు, సెప్టెంబర్ 18: మండలంలోని గుడ్డేల్లుల పల్లిని ఇందిరానగర్ కాలనీతో కలిపి ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని బుధవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు గ్రామస్థులు వినతిపత్రం అందజేశారు.

ఆర్థికసాయం అందజేత

మానకొండూర్, సెప్టెంబరు 18 : మండలంలోని గంగిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వర్క్ ఎడ్యుకేషనల్ ఉపాధ్యాయురాలు రజిత అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా రాష్ట్ర పీటిఐ ఉద్యగ సంఘం, రాష్ట్ర సమగ్ర శిక్షణ ఉద్యోగ సంఘంతో పాటు గంగిపల్లి పాఠశాల ఉపాధ్యాయ బృందం లక్షా 27వేల రూపాయలను మృతురాలి కుమార్తె విశ్వాణి, భర్త నవీన్‌ల పేరున ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కనుకుల రమేశ్, మేడోజి బ్రహ్మచారి తెలిపారు.

నేడు ఓటరు జాబితాపై సమావేశం

హుజూరాబాద్‌రూరల్, సెప్టెంబర్ 18: పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఓటరు జాబితాపై సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో టీ. సునీత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

మంచి నీటి బావికి కొత్త మోటర్

గంగాధర, సెప్టెంబరు 18: ర్యాలపల్లి మంచినీటి బావికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కొత్త మోటర్‌ను అందించారు. మంచి నీటి బావి మోటర్ చెడిపోగా మూడు రోజులుగా గ్రామస్తులు ఇబ్బందులు పడ్డారు.

'సంస్కారం లేని మాటలు మాట్లాడవద్దు'

చొప్పదండి. సెప్టెంబర్ 18:రాజకీయ ఉద్దండుడిపై గెలిచిన చరిత్ర కౌశిక్‌రెడ్డిదని ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం సంస్కారం లేకుండా మాట్లాడవద్దని మాజీ గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు ఏనుగు రవీందర్‌రెడ్డి అన్నారు. విలువలు కోల్పోయి మాట్లాడడం అవివేకానికి నిదర్శనమన్నారు.

డ్రగ్స్‌పై విద్యార్థులకు అవగాహన

చొప్పదండి, సెప్టెంబర్ 18: మండలంలోని రుక్మాపూర్ మోడల్ స్కూల్‌లో డ్రగ్స్ పై విద్యార్థులకు సీఐ ప్రకాష్ గౌడ్ అవగాహన కల్పించారు.

● గన్నేరువరం: గంజాయి, మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని ఎస్ఐ తాండ్ర నరేష్ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు బుధవారం ఆయన అవగాహన కల్పించారు.

లలితాపూర్ విద్యార్థినికి వెండి పతకం

మానకొండూర్, సెప్టెంబరు 18 : మండలంలోని లలితాపూర్‌కు చెందిన వావిలాల హిమలేఖ్య అనే విద్యార్థి సీజీ డిప్లొమాలో వెండి పతకం అందుకున్నారు. హైదరాబాద్‌లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ పీజీ డిప్లమాలో చేరి వెండి పతకం సాధించారు.

● సంక్షిప్త సమాచారం..

●కరీంనగర్ టౌన్: నగరంలోని 47వ డివిజన్ పరిధిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేయకుండా ఇబ్బందులు చేస్తున్నాడని కాంట్రాక్టర్ అల్తాఫ్‌పై చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ షర్ఫుద్దీన్ ఆధ్వర్యంలో అమెర్‌నగర్ వాసులు మేయర్ సునీల్‌రావుకు వినతిపత్రం అందించారు.

●భగత్‌నగర్: నగరంలోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాలలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో ఎన్‌పిఎస్ వాత్సల్య స్కీమ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్డిఎం అంజనేయులు, నాబార్డ్ ఎజిఎం జయప్రకాశ్, టిజిబి చీఫ్ మేనేజర్ రవిశంకర్, సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల ఛైర్మన్ డాక్టర్ పి ఫాతిమారెడ్డి, అకాడమిక్ సిఈఓ ఉమాకాంత్, ప్రిన్సిపాల్ భార్గవ్ పాల్గొన్నారు.